40

ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

ANDHRA RASTRA PRARAMBHA VIDYA

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 41] [సంచిక 6

15 సెప్టెంబరు 1952



సంపాదకులు :
శ్రీయుత మహావాది వేంకటరత్నముగారు బి.ఏ.

వ్యవస్థాపకులు :
శ్రీయుత ఈదర వెంకయ్యగారు.

ప్రకాశకులు
రామా అండ్ కో
H.O. ఏలూరు

V.S. GURU

విషయసూచిక

ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 41] ఏలూరు, సెప్టెంబరు 15 [సంచిక 6



వివరణము :

పరమాత్మతో ఐక్యమగుటచేత మనకు సమత్వమబ్బును. బలము చేకూరును. నిరపాయమగు భగవంతుని ఆశ్రయము దొరకినచో మన జీవితమున దివ్యానుభవము కలుగుచుండును. బుద్ధుడు దీనినే "లంకె"యని పలికినది. ఈ యాశ్రయమును మన భావ తీవ్రతచేతను, ఆర్తిచేతను పొందనగును. ఈ యంతరంగ సంబంధము కలిగించినచో మన జీవితము ధన్యమగును.

సంకీర్తనము :

హే దేవాదిదేవా! నేను నిన్నువిశ్వాసముతో సమీపించుటకు తగినజ్ఞానము నిమ్ము.
జ్ఞానమునకును, వెలుగునకును నీవే నిలయమవు.
నీవే నాకు బలమును, ఉత్తేజము నివ్వగలవు.
నీయాశ్రయమున శాంతచిత్తుడ నగుదును గాక !
నీవు నా సమీపముననే యుండి నా పనులను నడపుదువు గాక !

స్వామిరామతీర.

* * శ్రీ వినాయకుడే విశ్వనియంత * *

శ్రీ పరాత్పరుడే మన శివుని కొడుకు
అశిలజయించి పాశమ్ము హస్తమునను
క్రోధము జయించి చేత నంకుశము దాల్చె
శ్రీ భవానీకుమార ! జేజేలు నీకు. 1
చతురతను జాటు నెలుకపై స్వారిగనగ
నిగజముఖమ్ము మేధస్సు నెగడజేయు
బొజ్జగల గోళములను లంబోదరమ్ము
జాటుసాక్షాత్తు స్వామివే జగతికనుచు.
కార్యసాధన మొదల విఘ్నములు ద్రుంచి
విజయ సంపత్తులొసగెడి వేల్పువౌట
వెలయు సిద్ధియు ఋద్ధియు ప్రేయసులయి
విఘ్న దేవుడే పరమాత్మ వింటిరమ్మ 3
ఈవె భగవంతుడవుగాన నాగగీత-
యుపనిషత్పురాణములు మహోన్నతమయి
వెలసె విశ్వ విపంచిపై ప్రేమశాంతి
గాన మాలపింపుము కావ్యకళల సొంపి. 4

శ్రీ పరమేశ్వరా తెలుగునీడను కొండముకోడ దెత్తువో
చూపులెవాడ తూపులుగ శూరులు మెచ్చగ దెచ్చి యిత్తువో
చాపమొ శాపమో విసిరి స్వాగతమిత్తువొ యాంధ్రదేశ సం
తాపము బాపుమో హృదయము దారుణమాయె మాపు జాలికిన్.

స్వామీజీ మన తెల్గునాయకుడు నీ | శ్యామిత దీక్షాదక్షతన్
భూమిం దేవకులాబ్ధి భూషణ కళా | ఖండంబు వెల్గొందుచున్
భూమిన్ భాసిలజేయు జాహ్నవి విధా | భోజమ్ముల్ గొల్చు న
ట్లీమాన్యుండు తెనుంగు భూమిమణికై | యేవేళ భీష్మించెనెన్.

నాటి భీష్మభగీరథ సాటివాడు | భళిర శాస్త్రి సీతారామస్వామిజీ యు
నంగ బాపూజీ శిష్యుండు రంగసీమ | కిచ్చ బిగియించి యూరికె సంగరము సేయ
తెలుగు బిడ్డల దీవించి దేవ విఘ్న | ములను తొలగింపు రాష్ట్రమిప్పు సిగుల గూర్చి
ముందునడుపుము మాకు కామంబు నీగుడు | చవితిపండుగ మా కోర్కె స్వామి యిదియె.

పాముర్తి వేంకటరమణారావు,
వనమోజన విద్యారమణాశ్రమం - తణుకు.

ఆంధ్రరాష్ట్రములోని అన్ని ప్రాంతముల తెలుగు ఎలిమెంటరీస్కూళ్లలోను బడిదినములలో
విద్యార్థులు ఉదయం స్కూలుకు ప్రారంభ సమయమునందు ముందుగా చేయవలసిన

—• దైవ ప్రార్థన •—

1. దేవదేవా బ్రోవవే మము । జీవరాశి సుఖాకరా
నీవె దిక్కని నమ్మియుంటిమి । నీరజాక్షా నమ్మితిన్ ॥ దే॥
2. బాలకులము లీలలందే । చాలకాలము పోయె నీ
పాలబడితిమి జాలిచే గురు । జాలి గావగ జూడుమా ॥ దే॥
3. కన్ను దెరచిన సృష్టియగుని । కన్నుమూసిన నాశమౌ
యన్నవస్త్రము లిచ్చి యూరక ॥ యన్నపాలన జేయుమా ॥ దే॥
4. పగటివేళయు రేయి నూరకే । పాటికష్టము లేవనీ
గాఢమైన ప్రేమచే నిది । గూఢముగ భావింతుమా ॥ దే॥
5. యింతవరకు కొంతయైనా । తెల్వియున్నది దేటగా
నిద్రపోవక నీవు గాకిక । నెవ్వరుందురు గావగన్ ॥ దే॥
6. మంచినడకలు మాకునిచ్చి । మందబుద్ధి మాపివేసి
దివ్యమైన జ్ఞానమియ్యుము । భవ్యరూపతి భాసఖా ॥ దే॥

కొండ్రెడ్డి సూర్యప్రకాశం, టీచరు మేనేజరు భారతీవిద్యాలయం,
కొర్లపాటివారి పాలెం, అమలాపురం రేంజి.

ప్రావిడెంటు ఫండురూల్సు

1952 ఆగష్టు నెల తరువాయి

తర్జుమాదారు : కొండ్రెడ్డి సూర్యప్రకాశం.

తిరిగిచెల్లించబడని సొమ్మునుండి చందాదారుని వలనమరికొంత అడ్వాన్సుసొమ్ముతీసుకొనబడెనేని అట్టిసొమ్ము మొత్తముగూడ ధృవపర్చబడవలెను. జీవితభీమాప్రిమియముకొఱకు తీసుకొనిన సొమ్ము మొత్తముగూడ ఒకస్టేటుమెంటులో వ్రాయబడి ధృవపఱచబడవలెను. ఒకవిద్యాలయముయొక్క యజమానిలేక కరస్పాండెంటువలనతయారు కాబడిన బిల్లుమీద జిల్లావిద్యాశాఖాధికారి తనిఖీ చేసినపిదప ఒప్పుదలసంతకము చేయబడవలెను. ఆపిదప అక్కౌంటెంటు జనరల్, సేవింగ్సుబ్యాంకు మొత్తంనిలవ సొమ్ములో మూడవవంతుకలుపును. మరిన్ని గవర్నమెంటు కంట్రిబ్యూషనుకుగాను ఏదైన అడ్వాన్సు నిల్వయున్నచో అదిగూడ కలిపినపిదప, ఇట్టిప్యాసుకుఆర్డరు బిల్లుమీదనే చూపబడును. చందాదారు సర్వీసునుండివిరమించినపుడు గాని, మరణానంతరం గాని అరువదియవ సంవత్సరంవయస్సు పూర్తిఅయిన పిదప గాని సేవింగ్సుబ్యాంకు అక్కౌంటులో చందాదారుని నిలవమొత్తములనుబట్టి ప్రభుత్వ కంట్రిబ్యూషను లెక్కించబడును.

మున్ను టి. పి. యఫ్ రూలు 9 ప్రకారము ప్రభుత్వఅప్పులకుగాని, తపాలాఫీసుసేవింగ్సు సర్టిఫికెట్లు నిమిత్తముగాని ఏమైనవున్నచో వాని నిలువ గూడకలుపబడును. మున్ను నిబంధన 6 (1) ప్రకారము చందాదారు (1) సర్వీసువిడుచుట, (2) చనిపోవుట (3) అరువదియేండ్ల వయస్సుపూర్తియగుట. వీనిలో ఏదిముందు సంప్రాప్తించినచో అట్టి నెలనుండి ఆరు నెలలవరకుగూడ వచ్చెడివడ్డీని కలిపియిచ్చెదరు. లేదా సూత్రము 6 (1) ప్రకారంజిల్లావిద్యాశాఖాధికారి లేకఅధికారిణి అక్కౌంటు మూసివేయుటకు ఆజ్ఞను చేసినతేదీవరకు వచ్చెడి వడ్డీసొమ్మును కలిపిఇచ్చెదరు. అంతపైని అట్టి మొత్తము సొమ్మును విద్యాలయం మేనేజరు లేకకరస్పాండెంటుచే తీయబడి చందాదారుకు చెల్లింపబడును.

పాఠశాలమేనేజరులేక కరస్పాండెంటుచే ప్రభుత్వకంట్రిబ్యూషను సొమ్ములు చందాదార్లకు చెల్లించువిషయమై అట్టిసొమ్ములుచెల్లించిన పిదప, సొమ్ము పుచ్చుకొనే వారిచే యివ్వబడురసీదులు, అక్కౌంటెంటుజనరల్ గారికిపంపబడవలెను. అక్కౌంటెంటు జనరలుగారికి చేరినప్యాసు బుక్కులనుండి, ఉపయోగించివేసిన ప్యాసుబుక్కులన్నియు, అక్కౌంటెంటు జనరల్ వారి ఆఫీసులో నిలిపివేసి రద్దు చేయబడును. అక్కౌంటును ముగించిన ఆఖరుప్యాసుబుక్కు మాత్రము మదరాసు అక్కౌంటెంటుజనరల్ గారిచే, నేరుగా జిల్లావిద్యాశాఖాధికారి లేక అధికారిణికి పంపబడును. తపాలాతంతుల డిపార్టుమెంటు డిప్యూటీ అక్కౌంటెంటు-జనరల్ గారికి ఆప్యాసు బుక్కును భద్రముగా పంపేభాధ్యత జిల్లా విద్యాశాఖాధికారిదే.

గమనిక :—సేవింగ్సుబ్యాంకు ప్యాసుబుక్కు ప్రమాదవశాత్తు పోగొట్టబడినయెడల, ఆబుక్కుయొక్క నకలు పోస్టాఫీసులెడ్జరు నమూదులను బట్టి పోస్టుమాస్టరుచే తీయబడినయెడల, పోగొట్టబడిన ప్యాసుబుక్కు బదులుగా ఆనకలు ఆమోదింపవచ్చును. కాని ఆప్యాసుబుక్కు ఏపరిస్థితులలో ఎందుకు పోగొట్టకొనబడినదో ఆవిషయములు అక్కౌంటెంటు జనరల్ గారికి విజ్ఞప్తిచేయవలెను.

(బి) ఫండు చెల్లించుచుండగనే చందాదారు చనిపోవుట తటస్థించినచో ఫండుబాకీ మొత్తమున్ను అతనికి వచ్చే ప్రభుత్వ కంట్రిబ్యూషను సొమ్మున్ను పాఠశాల యజమానిలేక కరస్పాండెంటుచే ఆసొమ్ము

తీ[illegible]బడి యీదిగువ సూచించినవిధముగా అతనిచే చెల్లించబడవలెను.

మొదటివిధము:—చందాదారునిదగ్గర వారసులలో ఒకరులేక అంతపైగా నున్నప్పుడు అనగా (ఎ) ఒకవితంతువు లేక వితంతువులు (బి) కుమాళ్లు (సి) కుమార్తెలు, యీబంధువులలో నొకరికిలేక ఎక్కువ మందికి ఆ మొత్తం ఫండు సొమ్ము చెల్లింపబడవలెను. మరిన్ని చందాదారు అంతకు ముందు దాఖలు చేసికొన్న ఆఖరుధ్రువపత్రములో వ్రాయబడిన భాగముల ప్రకారము చెల్లింపబడవలెను. చందాదారు అట్టిడిక్లరేషను పత్రముఏమియువ్రాయకనే మరణించినచో (అనగా ధృవపత్రముపైన వ్రాసిన చుట్టములకుగాక మరియే ఒకవ్యక్తికైనను చెల్లింపబడవలెనన్నట్లు సూచింపబడిన యెడలగాని లేక యీనిబంధనల ప్రకారము చందాదారు మరణసమయమునకు ధృవపత్రమేవ్రాయబడక యుండినను) ఆసొమ్ముమొత్తములేక అందలి భాగము ఏచుట్టములకు ఎవరికిఎంత చెల్లింపబడవలెనో, నిర్దేశించబడనపుడు, ఆసొమ్ము యీదిగువ తెలిపిన వారికి సమాన భాగములుగా పంచిపెట్టబడవలెను.

(వితంతువులేక వితంతువులు. అనగా మరణించిన చందాదారుయొక్క భార్యలేక భార్యలు, మైనరు కుమాళ్లు, మరిన్ని వివాహముకాని కుమార్తెలు; లేక

(ii) పైన చెప్పబడిన బంధువులెవ్వరునూ లేని యెడల మేజరుకుమాళ్లకును, పెండ్లిండ్లయిన కుమార్తెలకును.

రెండవవిధము:—"మొదటివిధము"లో చెప్పబడిన బంధువులెవ్వరును చందాదారునికి లేనియెడల డిక్లరేషనులో తెలియపరచిన ప్రకారము ఎవరికెన్నవ భాగమోలేక మొత్తమో ఆవ్యక్తికి లేక వ్యక్తులకు చెల్లింపబడవలెను. చందాదారు మరణమునకు సొమ్ము విభజనపద్ధతి (డిక్లరేషన్) వ్రాయబడియుండకపోయినను, డిక్లరేషన్ ఉండి, అందుకొంత మొత్తము ఒకరిపేర వ్రాసి మిగత సొమ్ము ఎవరికి చెందవలెనో వ్రాయబడకపోయినను, సదరుసొమ్ము ఎవరికి చెల్లింపబడవలెనో నిర్ధారణ చేయగలిగిన సివిలుకోర్టువారి తీర్పుప్రకారము, తరువాత దగ్గర వారసులకుగాని, యితరవ్యక్తిలేక వ్యక్తులకుగాని చెల్లింపబడవలెను. అయితే గవర్నమెంటు వారిచ్చు కంట్రిబ్యూషను సొమ్ముగూడ కలిపినచో చందాదారునికి వచ్చేడుసొమ్ము మొత్తము రు 500-0-0లకు మించనపుడు మాత్రము, స్కూలు మేనేజరు లేక కరస్పాండెంటు నిర్ధారణప్రకారము అర్హులైన వ్యక్తి లేకవ్యక్తులకు, చెల్లింపబడవచ్చును.

చందాదారు రిటైరుకాకముందే మరణించినచో యీ సొమ్ములు పంచిపెట్టుట విషయములో అడ్డువచ్చేను, లేక అడ్డువచ్చుటకు ప్రయత్నించెడు లేకసృష్టించుటకు ప్రయత్నించెడు ఏవిధమగు తనఖాలు మున్నగు ఎన్కంబ్రెన్ సెస్సులును లేక ఎస్సయినుమెంట్లును ప్రభుత్వమును బైండుచేయనేరవు. లేక అట్టికాగితములు ప్రభుత్వము వారు చూచుటకే అంగీకరింపరు. (అనగాచందాదారుసొమ్ము డిక్లరేషన్ ప్రకారము వారసులకు లేక పైనచెప్పిన వ్యక్తులకే చెల్లింపబడవలెను. గాని ఋణదాతలకు తనఖాదార్లకు ఎంతమాత్రము చెల్లింపబడగూడదనియు అర్థము.)

ధృవపత్రము (అనగాడిక్లరేషన్) చందాదారు, తనకు తోచినపుడెల్లను తిరిగి మరియొకరిపేర వ్రాయుటకు యిష్టమున్నచో అట్లు రివైజు చేయవచ్చును (సి) సబురూలు (బి) లో చెప్పబడిన ప్రకారము ఒకరిభార్య మతధర్మ ప్రకారము కోర్టుద్వారా భర్తనుండి విభక్తమైనచో, చందాసొమ్ము అట్టి తన భార్యకియ్యనక్కరలేదని దరఖాస్తు పెట్టుకొనవచ్చును. అట్టిదరఖాస్తు వ్రాసి పంపుకొన్నప్పుడే ఆ వితంతువు లేనట్లు భావించబడి లేక డిక్లరేషన్ ఉండి అందు ఆమెపేరు వున్నప్పటికిని డిక్లరేషను మార్చినట్లు భావించబడి (ఆమెకు చెల్లింపబడక) పైనచెప్పిన క్లాజులో చెప్పబడిన ప్రకారము మిగత వారికి చెల్లింపబడును. అట్టిదరఖాస్తు లేనియెడల ఆ వితంతునవుకు ఆ క్లాజుప్రకారము సర్వహక్కులు గలవు. (అనగా ఆమెభర్త ఆమెను వదిలిపెట్టినను దరఖాస్తుద్వారా తెలియజేయకపోయినచో ఆమె చందా మొత్తం సొమ్ముకు లేక భాగమునకు హక్కుదారు రాలగును.)

(డి) ఈ స్కీము ప్రకారము చెల్లింపబడవలసిన చందాదారు చెల్లించిన మొత్తములును, ప్రభుత్వ కంట్రిబ్యూషనులును, ప్రభుత్వముమీదచేసిన దావా డిక్రీవలనగాని ఏ విధమగు సివిలు, లేక రివిన్యూ లేక క్రిమినలు, కోర్టుయొక్క ఆర్డరువలనగాని రాబట్టుకొనుటకు హక్కులేదు.

నిర్వచనము:—ఈ సూత్రముయొక్క అర్థము స్త్రీ చందాదారులైనచో వారిభర్తలకు అట్టి సొమ్ములు చెందగలవు.

14. తన వర్డీలోనున్న రికగ్నైజుడు సంస్కృత

గురుద్రోహము

శ్రీ కన్నెగంటి వీరభద్రాచార్యులు
([illegible])
[illegible] - గుంటూరుజిల్లా.

కాలు చీకట్లలో
కాంతిరేఖలుగ మార్చి
బాలజ్ఞానముల [illegible]
ధ్యానసంపుటములపై
గౌరవంబు కల్పినావా !
విద్యాప్రపూర్ణుఁడవై పోదువా !

హృదయాంబు [illegible]
[illegible]
[illegible] సేర్చి
సాధుస్వరూపమును
[illegible] !
భ[illegible] [illegible]గా జేతువా !

జీవా[illegible] [illegible]
భావ[illegible]ముల [illegible]
[illegible]
[illegible]
[illegible] !
యిదిగురుద్రోహమని భావింపవా !

[illegible]
[illegible]
[illegible]
బాలకు[illegible]
[illegible]
బాలి[illegible] !

[illegible]
[illegible]
ద్రోహముని [illegible]
[illegible]
[illegible] !
[illegible] మానవా !

[illegible] ద్రోహంబు
[illegible]
[illegible]
[illegible]
[illegible]ముపిడవా !
[illegible]పై మామోటముల నిల్పవా !

[illegible]

విద్యాలయముల విషయములో ఓరియంటల్ పాఠశాలల, పరీక్షాధికారి, జిల్లా విద్యాశాఖాధికారికి బదులుగా తనపదవి ఉపయోగించి అందరి విద్యార్థుల ధర్మములను నెరవేర్చెను.

విశాఖపట్టణములోనున్న గవర్నరుగారి ఏజెంటున్ను, తూర్పుగోదావరి జిల్లాలోనున్న ప్రభుత్వ ప్రతినిధిని, మన్యప్రాంతములలోనున్న [illegible] ఎలిమెంటరీ పాఠశాలల విషయమై జిల్లా విద్యాశాఖాధికారి లేక బాలికాపాఠశాలల పరీక్షాధికారిణి గార్లకు బదులుగా ఆఫర్లను ఉపయోగించి అందరి [illegible] నిర్వర్తించవచ్చును.

జిల్లా విద్యాశాఖాధికారియొక్క పవర్లను తన జిల్లాలోనున్న [illegible] విద్యాలయముల [illegible]ములో ఆంగ్లో ఇండియన్ విద్యాలయములు పరీక్షాధికారిణి డి. ఇ. ఓ. పవర్లను ఉపయోగించి డ్యూటిలను నిర్వర్తించవచ్చును.

(సశేషము వచ్చే నెలపత్రికలో)

అనువాదము,
కె. సూర్యప్రకాశం.

* * మొఱ * *

శ్రీ బి. పి. రామచంద్రారెడ్డి (చదుం)

అధికారమును
అధ్వాన్నముగ
అనర్గళముగ
అనర్థములకై
ఆనటంచేయుచు
ఆయత్తపడు
ఆగడీడుల
అన్యాయములను,
అకారణముగ
ఆక్రోశముతో
అన్యులమని
ఆక్రందనముతో
ఆహుతిచేయు
ఆరిపోతుల
ఆదరించిన
అశ్లీలమును
అంతముచేసి
అకృత్యములను
అరికట్టుము
అభవుడా !
ఇలాస్ట్యాషకా
ఇందీవరుడని
ఇజ్జవీగుచు
ఇతరోద్యోగుల

ఇంగితయుక్తముల
ఈసింపకనె
ఈయకోలును
ఈసడించుచు
ఈప్సితసిద్ధికై
ఇరుగువారిని
ఇరుకున్గోనుంచి
ఇదుముపాల్గను
ఇబ్బందించుచు
ఇంద్రజాలకుని
ఈషణముచు,
ఇష్టప్రాప్తికై
ఇతరేతరము
ఈర్ష్యాజ్వాలల
ఇష్టముచేయుచు
ఇతిహాసముల
ఈండ్రించెను
ఇంద్రదాశియుండెను
ఇరువొంపంపక
ఇందెవర్త్యము
ఈశ్వరుడా !
ఉదాహరించిన
ఉత్పాతములను
ఉత్పాటింపను

ఉత్సాహించి
ఉద్ఘోషకులను
ఉపద్రవమునెడు
ఉదధినుండి
ఉదయించుచును
ఉగ్గళించి,
ఉపమేయమైన
ఊహాగ్రాతుల
ఉదంతంబును
ఉపపాదింపగ
ఉపజాపమును
ఉపన్యసించి
ఉపధ్యాస్త్రము
ఉపదేశమును
ఉపక్రోశముగ
ఉ[illegible]
ఊహించుకొని
ఊటపట్టూగే
ఊర్ధ్వటము
ఊరినవాసము
ఊష్మపూర్ణమో
ఉపవసించి
ఉపరోధించుచు
ఉమాపతీ !



(కల్పితము)

నిరాశానిధి

రచన :
బి. పి. రామచంద్రారెడ్డి (చదుం)

ఈ తెపోటుల్లాంటి ఈదరగాలిని నరికట్టజాలని మొండిగోడమధ్య, అగ్ని యస్త్ర శరములవంటి ప్రచండభానుని కిరణములకు నిలువలేక వ్రేదోలగిన కప్పుక్రింద, యుద్ధనిహతుల మరణవేదనను మించిన పసిపాపల ఆకలి అరుపులతో అలుగులపడుచున్న ఆకుటుంబములో పంతులపత్ని ప్రసవవేదనా పాలి కేకలకు పిల్లలపోరు పరారయింది. భయోత్పాత భైరవి యొడిలో బోరగిలబడి బిడ్డలు బువ్వమాటే మరచిపోయారు. ఇంతలో రంగయ్యపంతులు నిరాశా నిస్పృహాలతో నిస్తేజవదనుడై వచ్చాడు. ప్రసూతికా ప్రవేదనము వినగానే విషధిలోనికి విసరివేయబడిన వాడువోలె విషణ్ణుడయ్యాడు. కళ్ళమినకరించుచు మౌనముద్రకు మొగ్గిన యాముగలు చిటూరించి, యతని మూగుకొన్నారు. "అప్పా! ఆకలే అయ్యా! అన్నమే" అని మొరబెట్టుకొన్నారు. వకనకలాడు కాళ్ళనీడ్చుకొంటూ, లేవబోయి నేల్చబడిన రెండేళ్ళ బిడ్డయవస్థగాంచి, యుగాంతయాతనపడెను. పరుగున పోయి పాపనెత్తుకొని యోదార్చుటకు శతశ్రమలు పడ్డాడు. సాఫల్యం శూన్యం గంజికేంద్రంవద్ద చూచిన గిజగిజ జ్ఞప్తికి వచ్చింది. కాని వెంటనే "వేతనాలుతీసేవారికి గంజిపోయనవసరంలేదు"అన్న తహసీల్దారుగారిహుకుమ్ము, "అవును. ఆదాయమున్న వారందులకు అర్రులు చాచడం అన్యాయం" అన్న గంజికేంద్రనిర్వాహకుని శాసనబద్ధ దీక్షావాక్యములు మనోవీధిలో మెరసినవి.

"నిజమే. మొదలుచెడ్డ సేద్యంతో సతమత యాతున్న రైతులకంటె, కూలీలులేక చములిపో తున్న కూలీలదుస్థితికంటె, నెలకు నాల్గురూకలు వచ్చే నేనే నయం. అట్టిఅన్నార్థుల ఆధారమున కాసించడం సబబుకాదు." అను యంతరాత్మ ప్రబోధముతో సమాధానపడుచుండగా గ్రామ కర్ణంగారు వచ్చారు. పాపను పాతచంచి పట్టపై పరుండబెట్టి, చాపకొఱకై నలుమూలలా తిరుగుచు రాండి కర్ణంగారూ! కూర్చుందురు" అన్నాడు. "వచ్చేవేళలు వెళ్ళాయిగాని ఇదిగో క్రొత్తరేషన్ కార్డు" కర్ణం కార్డుయివ్వబోగా, పదేళ్ళపిల్ల పరుగున వచ్చి అందుకొని, "నాన్నా! డబ్బులీయి. పరిగెత్తి పోయి బియంపట్టుకొస్తాను."అని యెగచూచింది తండ్రిముఖంవైపు. కాని

"రంగయ్యా!! ఇంటిలో యిక్కట్టుగానుంటే మీకార్డులో రెండువారాల రేషన్ తీసికొన్నాను" అని వెనుకనుండి వచ్చిన కర్ణంగారి జవాబు ఆ యమ్మాయిని నుద్రికపరచింది.

"మంచిపనేచేశారు పెద్దమనుష్యులు. మేమేమితిని బ్రతకాలీరెండువారాలు ?" అమాయకంగా అడిగింది.

"బలే బిడ్డగానుండే ఈబడవా. ఏలాతీర్చినా వయ్యా కూతురిని. పోనీపాపం. ఏడుస్తూ యుంటా రని "ఎసన్షియల్" కార్డు వ్రాసియిస్తే ఆమాత్రం నేను తీసుకోరాదూ ? గయ్యాళి యెగబడి వస్తూ యుంటే యేమీ యెఱుగనట్లున్నావేమయ్యా ?" గద్దించాడా గ్రామోద్యోగి.

"పోనీలెపోండీ! దానిపనిచెప్తా." అని సాగ నంపుతూ యుండగా బొండాంశెట్టి ప్రత్యక్ష మయ్యాడు. ఆ అపరపిశాచమును చూడగనే పిల్లలు కిక్కురుమనకుండా యేడ్పులు నిలిపివేశారు. భయ భ్రాంతులతో వచ్చి రావడంతోటే బొంగురు గొంతుతో బిబ్బరించాడు "ఏమిరంగయ్యా! నిన్ననే రమ్మంటే వచ్చావుకావు?"

"నిన్న మధ్యాహ్నమునుండి యింటివద్దలేను. ఇప్పుడే వచ్చాను."

"లేకుంటే! మాలెక్కయేదో చూచి, తీర్చి వేయరాదూ ?"

"అందులకేనండీ! అహర్నిశలు అవస్థపడు చున్నాను. పదిదినములనుండి పలువిధములైన ప్రయత్నాలు చేసినా పైసా పుట్టిందికాదు. నిన్నటినుండి, కాకిలాగు తిరిగి తిరిగి, అడుగరాని వారినంతా అడిగాను. బంధువులనెల్లా బ్రతిమాలాను. మిత్రుల నందరిని మొరపెట్టుకొన్నా, కాలణా కూడివచ్చింది కాదు." ప్రలాపించాడు పేదపంతులు.

"వాళ్ళియ్యలేదు, వీళ్ళియ్యలేదు. అని వాపో తూనే యున్నావు ఆనాటినుండి."

"ఏమిచేయడము. మూడు నెలలుజీతాలు రాలేదు అవిరైనా వేళకు వస్తూయుంటే యేలాగో కాలము

గడిపేము. అధికార్లకు అధ్యాపకుల ఆగచాట్లు అర్థమైతేగదూ ? అప్పులు పుట్టుటే అపరూపమయింది. బాకీదార్లా బడబాగ్నిలాగు భగ్గుమంటారు......"

"బలేశాగు బడాయి కొట్టుతావయ్యా! మీకప్పులిచ్చేసి, మేము తెక్కల కుప్పలుపెట్టుకుంటే, మా అంగడి యేలాగుజరగాలి ?" ప్రశ్నించాడా పిసినారి.

"శెట్టిగారూ! మరేమనుకోకండి, ఉన్నసంగతి చెపుతా. ఇప్పుడెంత రాద్ధాంతముచేసినా, నావలన కాగిదమ్మిడీ రాలదు. వేతనాలు వస్తానే యిచ్చుకొంటా. ఈ నాడు మరికొంతసాయం చేయకపోతే పిల్లలు ..." "సరి, సరి. ఇప్పు డివ్వవలసిందానికి మొదల్లేదు. ఇంకా సాయంచేయాలట. నేను కాక పోతే మూడునెలలనుండి మన్నించిచూస్తున్నా ..." పదహారేళ్ళపడుచు వాకిలిచాటునకు వచ్చి, హీనస్వరంతో సణిగింది. "నాన్నా! అమ్మకు కస్తూరిగోరోజనం కావాలి. ఇప్పుడే తెచ్చిపెట్టుకోకపోతే..."

"శెట్టిగారూ! పదండి. కొంచెము కస్తూరి గోరోజన మిత్తురు," దీనంగా అడిగాడా అధ్యాపకులు.


"బలేబాగుంది! ఇప్పుడివ్వవలసిన ముప్పైరూపాయల బాకీకి దీన్ని చేర్చుమంటావా ? నావల్లకాదు బాబూ! నేనువస్తా" మెల్లగ జారుకొన్నాడా, శెట్టి.

పంతుల పెద్దకూతురు లోపలికిపిలచి ముక్కరను ముక్కునుండి తీస్తూ : నాన్నా! ఇదైనా శెట్టికిచ్చి కస్తూరి, బియ్యం తీసికొనిరండి...."

ఆ కుటుంబములోని వారికెల్లా తాను పెట్టగలిగిన ఆ యేకైక ఆభరణమును నిశ్చింతతో కుమార్తె తీసి ఇస్తూయుంటే చూడలేమంటూ అతనికన్ను దుఃఖ బాష్పముల నింపుకొన్నాయి. హీనహృదయుంతో ముక్కర నందుకొని శెట్టిని వెంబడించాడు అంగడికి. ముక్కర మూడురూపాయలకంటె మించి వెలచేయదంచూ తీసికొని, లోనికిపోయి తిరిగివచ్చి "కస్తూరి ఖర్చయిపోయింది. ముక్కరకు వచ్చే మూడురూపాయలను మీ బాకీలో జమగావ్రాసేశాను. వెళ్ళండి." అంటూ అంగడితలుపులోనికి బిగించుకొని వెళ్ళాడు.

వంచితుడైన యా యుపాధ్యాయుడు గృహోన్ముఖుడై విహ్వలహృదయంతో వస్తూయుండగా పదేళ్ళపడుచు వలవల బోరూవచ్చి, "నాన్నా ! అమ్మకు ప్రమాదంగానుందట డాక్టరను పిలుచుకొనిరమ్మంది అక్క." అరచిన అరుపులకు సంతుట నిప్పుద్రొక్కిన వాడులాగుదౌడుతీశాడు డాక్టరింటికి కాని అది చర్చిరీత్యా సెలవును ప్రసాదించిన ఆదివారము. అందులో నిద్రదేవతా తల్పముపైసుఖ స్వప్నముల కనే మధ్యాహ్నవేళ. కావున అతని పరుగులకు, ప్రార్థనలకు ప్రతిఫలంలేకపోయింది... నిరాశతోనింటిముంగిట నిలిచాడు. "అమ్మపోయెనే! అమ్మపోయెనే! అనుఅరుపుల అల్లరి అనూనంగా, అనర్గలంగా నుంది. హుతాశుడై పురియింటిలోనికి ప్రాకినాడు. పత్నిపోతూపోతూ మరొకఆడబిడ్డనిచ్చి, రక్షణ భారముంచి, పరమపదించినది ! అందరి ఆడబిడ్డలమధ్యనొక మొగగ్రుడ్డుఅయినా కల్గియుంటే క్షణికపుత్రోత్సాహమైనా కల్గియుండునేమో ! కాని గుంపెడు ఆడబిడ్డల ఆక్రందనలతో అలమటించవలయు నన్ననుదుటి వ్రాతయుందిగా ఆనిరాశనిధికి !

పెండ్లీడు దాటిపోయినా పిల్లలకు పెండ్లిండ్లు చేయుపురసత్తు లేనిపేద పంతుళ్ళను, గంపెడు బిడ్డలలోనొక పురుగునకైనా ముక్కరనైనా నిల్పుకొను వీలులేని యుపాధ్యాయులను, కడుపుమంటలతో కుమిలిపోతూయున్న యీ కష్టజీవులను వేతనములు విస్మృతముచేసి, వేళకు నచ్చునట్లు చేయుటలో "ఉపాధ్యాయులకు వేతనములొసగచేసిన వివాహములు, వైభోగములు విపరీతమగును" అను యొగతాళి యెడమున్నదా ? పైసామాన్య సంఘటనయే సదృశ్యములోటి సమాధాన మివ్వగలదు,



* * బోధకా ! * *

శీలా వెంకటప్ప. టీచరు, బోర్డు సెంట్రల్ స్కూలు, కములాపురం, కడపజిల్లా

నిదురలేవోయ్ బోధకా !
విజయభేరి మ్రోగించవోయ్ బోధకా !!
పగలు, రాత్రియనక
సంఘస్వాతంత్ర్యానికై
నడుము బిగించి దీక్షగైకొను
నీ హక్కులీడేరేవరకు
విశ్రాంతి నొందకోయ్
నిదురలేవోయ్ బోధకా !
విజయభేరి మ్రోగించవోయ్ బోధకా !!
నిరాశా నిస్పృహాలు జెందినా
గర్భదారిద్ర్యాన్ననుభవించినా
కూడు, గుడ్డలేక డొక్కలెండినా
శాంతి, సౌఖ్యాలు లేకుండినా
నిలబెట్టుకోవాలోయ్ నీ హక్కుల్ని
కాపాడుకోవాలోయ్ నీ గౌరవాన్ని
నిదురలేవోయ్ బోధకా !
విజయభేరి మ్రోగించవోయ్ బోధకా !!
స్వరాజ్యం వచ్చినా, ప్రజారాజ్యంవచ్చినా
నీకష్టాల్ గట్టెక్కలేదోయ్
ధైర్యం, త్యాగంతో
ప్రగతిపథమున పురోగమించవోయ్
యేనాటికైనా దేశానికి ముక్తినీవే
ఈ కార్యం సాధించకపోతే
మరే ఘనకార్యం సాధిస్తావోయ్
నిదురలేవోయ్ బోధకా !
విజయభేరి మ్రోగించవోయ్ బోధకా !!

పెద్దల చదువే స్వాతంత్ర్యజ్యోతి

రచన—నాగెళ్ల వెంకటరత్నం - ఉదయగిరి

జంపె తాళము—భీంప్లాస్ రాగము.

పెద్దలందరు విద్య నేర్వండి బాబు
పెద్దల విద్యయే స్వాతంత్ర్యజ్యోతండి॥పెద్ద॥
దేవతారాధన మన దేశమున మెండు
వ్యాధులన్నియు మనల నలముకొన్నాయి
మూఢనమ్మకమంత వెన్నంటి యుండంగ
దారిద్ర్యదేవత తొలగలేదండి॥పెద్ద॥ 1
అందమైన భూమి మన మాతృభూమేను
అందరకు దావిచ్చి యాదరించింది
భాగ్యమంతయు యితరదేశాలు జేర్చుకొన
భాగ్యదేవత మనల మైమరచిపోయింది. పె॥
వ్యక్తిస్వాతంత్ర్యము మన జన్మహక్కని
వ్యక్తులందరు జేరి యెదిరించి నిలచారు
మనదేశమునుండి తెల్లోళ్ళు దొలగంగ
మనభాగ్యదేవతకు కరుణగలిగింది ॥పెద్ద॥ 3
సర్వవిధముల మేలు ప్రజలకు జేకూర్చ
స్వాతంత్ర్యరథమును యెక్కిరి మనవారు
సర్వశక్తినిమనము జేయూతనిచ్చిన
మాతృదేవతమనల మెచ్చుకుంటుంది॥పె॥ 4
మన యజ్ఞానమును నంతమొందించుటకు
మనమెల్ల యేకము గావాలెనండి
మనమందరము విద్య నభ్యసించినగాని
మన భారతావనిని మనుపలేమండి ॥పెద్ద॥ 5

బడితల్లి *

రచన:
కళ్లేపల్లి భోజరాజు, బాదుర్లపేట.
శ్రీకాకుళం

సీ. ఏ నీదు సత్పుత్రు లీనాఁడు సత్కవీ
శ్వరులైరో నీమహాశ్రయము జెంది
ఏ నీదు సత్పుత్రు లీనాఁడు దేశ ర
క్షకులైరో నీదు శిక్షణముఁబొంది
ఏ నీదు సత్పుత్రు లిపుడు విద్యాదాన
రతి నూనిరో నీదు ప్రాపునంది
ఏనీదు సత్పుత్రు లిపుడు జీవన్ముక్తు
లయిరో మునుపు నీదు నండఁజేరి.

గీ. అట్టి నీపుత్రులెల్ల రత్యంత ముదిత
హృదయములనిన్నుఁగొల్వఁగ నెంచిరిపుడు
విద్య పేరిట ధనమును వితరణమ్ముఁ
జేసి ప్రోవవే బడితల్లి వాసిమీర.

సీ. కలలకు నిధివౌటఁ గన్నబిడ్డలు కళా
సేవధులైరన్నఁ జిత్రమేమి
జ్ఞానదాయినివౌటఁ నీనందనులు మహా
ప్రాజ్ఞులైరన్నన బ్రబంబదేమి
విద్యాభరణధాత్రి వీవౌటఁ బుత్రకుల్
విద్యాధరులటన్న వింతయేమి
ధర్మబోధినివౌటఁ దనయులెన్నఁగ ధర్మ
రాజులైరన్నఁ జిత్రంబదేమి.

గీ॥ తల్లి గుణసంపదనుఁ దన తనయులందు
టరుదె నీపుత్రులు దినదినాభివృద్ధి
నందితామర తంపర యగుచు వెలయ
క్షేమ మొందుము పాఠశాలామతల్లి.

గీ. అమ్మ! నీజ్ఞానదుగ్ధము లాత్మజులకు
నెంత గ్రోలిన నిసుమంతయేనిఁ దరుగ
వముల బుద్ధిబల మొసంగునవి యెసుమ్మ
కన్నబిడ్డల కెల్లనుఁ గామగవివి.

గీ. నిజకలాదానమునఁ గల్గు నెలకు వెలితి
నిజకలాదానమున నీకు నెగడునిండు
కువలయానంది నెలకేమి గొప్పతనము
కువలయానందయే నీదు గొప్పతనము.

గీ. జనని జంటకంటులు గాఁగఁ గనుసుతుల
నీవొ యొరులకుఁ గనరాక నిఖిలదర్శ
కంబయిన నేత్రమిచ్చి ముక్కంటులుగను
జూచుదానవు బడితల్లి! సుతులనెల్ల.

నాయకుల ఓదార్పు

శీలా వెంకటప్ప, టీచర్,
బోర్డు సెంట్రల్ స్కూలు, కమలాపురం.

పంతుళ్లు చదువులు బోధించడమే కర్తవ్యం
అధిక జీతభత్యాలు అడిగితే
దోపిడీదారులు అని
ఆచార్య రంగాగారి ప్రవచనం.
అదికాదు పంతుళ్లను రెచ్చగొట్టడం
లేని అభాండాల ఆరోపించడమేనని
ఈ దీనుల నిర్వాచనం. 1

సంఘస్వాతంత్ర్యానికి, అధిక వేతనాలకు
ఆందోళన చేసిరానూటనంభైనాలుగో
అస్త్రం సంధించుతానంటారు
మాజీ మంత్రివర్యులు మాధవయ్య.

అదికాదు అధికార న్యాయమూర్తులే
గురువుల బలపరచి పూర్ణహక్కులతో
సత్కరించినా
యెందుకింత ఆగ్రహమని ఆవేదన ? 2

బోధకులు అందరకీ గౌరవ భాజనులు
గురుతుల్యులుగాన ప్రత్యేక
నియోజకవర్గాలు కల్పించాము
అని రాజాజీ ఉద్ఘాటన.
అదికాదు ఏమీ? ప్రాథమిక
పంతుళ్లకని ఈదౌర్భాగ్యాలఆక్రందన. 3
గొంతులు బొంగురు పొయ్యేటట్లు

అరుణ చిహ్నాలే
రోగంరోష్టాచ స్తేయతత్ర ద్రవ్యసమాపాతం
భీమాశ్రయము భగ్నాయ్
అని విద్యాయోగ్యులు
మలవ ప్రవాతి హితోక్తి.
అసహాయ కూటికి గుడ్డకు తడక్కుండా
చూడండం బక్కచిక్కిన గర్భదరిద్రుల
అరణ్యరోదన 4
అసాత్మ్యత్తి, రోగంతో బాధపడే పంతుళ్లు
జాతికీ, దేశానికీ ప్రమాదకరం
పంతుళ్లను తృప్తిపరచడం
ప్రభుత్వాధర్మంఅని నార్లవారి వ్యాఖ్య.
అదికాదు, ఇప్పుడే స్వతంత్ర భారతం
మహోజ్జ్వలం! మహోజ్జ్వలం!
రామరాజ్య స్థాపనం! సుస్థాపనం !! 5
అధిక వేతనాలిస్తే సినిమా, చుట్ట' సిగరెట్లు
అధికమౌతాయ్
నిష్కాములుకండి! భగవదనుగ్రహమే
హిరణ్యమంటారు, మళ్లీ చక్రవర్తులవారు.
అదికాదు వీటిని సమూలంగా
నాశనం చేయండి
వేతనాల్ని పెంచేందుకు తామే
అనుగ్రహించండి ప్రభూ ! అని
ఈ గురుమూర్తుల వేడికోలు. 6
పంచవర్ష ప్రణాళికలు సాగిపోతున్నాయ్
విద్యారంగములో తనకృషి బహుముఖం
తనతో సహకరించండని
మౌలానా సాహెబ్ వేడికోలు.
రక్తహస్తాలతో చాచినా సరే, ఎంతకీ భయం
యెందరెన్ని హితోక్తులు పలికించినా
యేమయ్యెనా యెప్పటికైనా
మా కర్తవ్యాన్ని విస్మరించం
ఇదిగో! స్వాతంత్ర్యపిపాసులమోయీ! 7

రచన:—పల్లస్వామినాయుడు, టీచరు మానేజరు; హెడ్ మాష్టరు గొలుగువలస.

విద్యాప్రచార గేయము

(భయమెందుకే - చిట్టీ - భయమెందుకే "అను పెళ్ళిచేసి చూడు" వరుస.)

1. రావేమిరా - బాల - రావేమిరా
గ్రామబడి - యుండగా - రావేమిరా ॥రావే॥
2. బడి మినహగా - భావి - శోకుడౌతావు
నేటి బాలుడవే - దరి - నాయకుడవౌతావు ॥రావే॥
3. వయోజన ప్రశిక్షక - చదువ - నీ గ్రామజనములకు
సమర్థుడవౌతావు - విద్య సుంక వినరా ॥రావే॥
4. చదువుకొన్న - నీవు - గ్రామప్రజలంతా
మన గేము చెప్పినా - వినరె - తప్పదురా ॥రావే॥
5. పొందుము నీజీవితము - కీర్తి - ప్రదమౌరా
కీర్తిపొందుటకు - నీవు చదువు నేర్వుమురా ॥రావే॥
6. చదువనగ జ్ఞానమని - తెలిసి - కొనవేరా
చదువే "త్రినేత్ర"మని - యెరిగి - చదువుమురా ॥రావే॥

రచన :—పల్ల స్వామినాయుడు, టీచరు మానేజరు, హెడ్ మాష్టరు, గొలుగువ

దేవుడున్నాడు – కథాగేయము

బ్రాహ్మణుడు - పులి - మొసలి

1. పేదవారు డొక్కరుండు
   వాదమాడుచూ
   దేవుడు లేడంచు వాడు
   మేల మాడెను॥

2. ఒక్కనాడు బ్రాహ్మణుండు
   చేసె దూరయానము
   మీద గొడుగు చేత చెంబు
   తోడ బోయెను॥

3. బిక్కనుచు నొక్కరుండు
   త్రోవ బోవగన్
   యెంత బాధ కోర్వలేక
   వంట చేయగా॥

4. ఏటి ప్రక్కన వంట చేయ
   వీచె గాలియప్పుడూ
   చేతగొడుగు నడ్డుపెట్టి
   వూదె పొయ్యను॥

5. పొగను జూచి పెద్దపులి
   గొడుగు చెంతకున్
   వచ్చి పొంచియుండె విప్రు
   పట్టి మ్రింగగన్॥

6 ఏటియందు గాచియుండె
   గొప్ప నక్రము
   నీటనడుగు బొపడిడ
   పట్టి లాగగన్॥

7. గాలితాకు డెక్కుడగుచు
   వీచెయంతటా
   యెగిరె యాకు గొడుగుయంత
   యేటబడియెను॥

8. ఛత్రమెగిరి నీటబడగ
   పుండరీకము
   పారుడే వెళ్ళెనంచు
   యేట దుమికెను॥

9. అట్లువచ్చి యెగిరిపడిన
   శార్దూలమునూ
   బాపడే యంచు మొసలి
   కాలు పట్టగన్॥

10, కాంద్రుగాంద్రు మంచు పులి
   బాధకోర్వకా
   కేక వేయ తిరిగిజూచె
   పిరికి బాపడూ॥

11. దైవమాయంచు సతడు
   పైన చిత్రమున్
   చూచి తాను వింతపడి
   లేచి వెళ్ళెను॥

12. చదివితిరా బాలకులు
   జరుగు చిత్రమూ
   దేవుడు లేడంచు మీరు
   అరవబోకుడీ॥

గొలుగువలస,
ది 20-8-52.

అమిటి పోస్టు, (Via) బొబ్బిలి.
శ్రీకాకుళం (Dst)

పదపూరణము

మధ్యఅక్షరమును పూర్తిచేసి ప్రక్కసూచింపబడిన అర్థములకు సరిపోవునట్లు (కుడినుండి ఎడమకు, ఎడమనుండి కుడికి) పూరింపుడు.

	పదములు			అర్థములు
1	క — క	—	కాలిసపిడక	
2	క — క	—	మాంస మమ్ముకవాడు	
3	క — క	—	కటకరోహిణి	
4	క — క	—	యత్నము	
5	క — క	—	పెండ్లికాని పడుచు	
6	క — క	—		వడగండ్లు
7	క — క	—		పసుగరజన
8	క — క	—		నేత్రరోగము
9	క — క	—		చెవికమ్మ
10	క — క	—		మొగ్గ

కూర్పరి: యం. తాతయ్య,
టీచరు, గర్భాం.

	పదములు			అర్థములు
1	అ — — ము	—	యోగము	
2	అ — — ము	—	ఎల్లప్పుడు.	
3	అ — — ము	—	హనుమంతుడు	
4	అ — — ము	—	ఔషధము	
5	అ — — ము	—	వెదక బడినది	
6	అ — — ము	—		పిండివంట
7	అ — — ము	—		కోరిక
8	అ — — ము	—		రథము
9	అ — — ము	—		చుక్కాని
10	అ — — ము	—		నొసలు

కాశిన ఆదినారాయణ,
విద్యార్థి, గరులియా - పశ్చిమబెంగాల్.

వివేకప్రశ్నలు

సెప్టెంబరు నెల 1952

అక్కరంబులైదు తుంగగడ్డికినొప్పు;
ఒకటి నాలుగైదు పల్లభూమికి చెల్లు;
మూడునైదుగూడి వేపచెట్టుకు నొప్పు;
అట్టిపదము యేదొ అరసిచెప్పుడు;

శ్రీ చింతాడ రాములుగారు,
టీచరు-రామదాసుపేట.

అక్కరంబు లైదు అగును మయూరంబు
ఆదిరెండు విడువ అర్థమాసమగును
మొదలు రెండుకూడ మాయకుపేరౌను
అట్టి దానిపేరు అరయ చెప్పుము !

వృద్ధగిరి అప్పలనరసయ్య.
హెడ్మాష్టరు-వేచలపువాని పాలెం.

అక్షరములు అయిదింట అగు నొక్క గ్రామంబు,
ఆది మూడక్షరములు పుష్పమునకు జెల్లు,
తుదియ రెండక్షరము పాషాణమగును,
ఆదిరెండును నాల్గవ అక్షరమును వ్యాధియగును
దీనిభావమేమి యనుఘులార.

రచన : ఎ. సోమయాజులు,
4 వ ఫారం విద్యార్థి ఏలూరు.

1952 సం॥ జూలై - ఆగస్టు నెల సంచికలో ప్రకటింపబడిన

వివేక ప్రశ్నలకు జవాబులు

రెండు ప్రశ్నలకు సరియైన సమాధానములు.


౧ వేదండము ౨ శతారము

నెం.

(1) 265 బూరాడ గోపాలంగారు టీచరు, గెద్దవానిపేట
(2) 213 పి. నారాయణరాజుగారు విద్యార్థి, పెదమేడపల్లి
(3) 156 దుంప రామమూర్తిగారు టీచరు, చింతపల్లిపేట
(4) 270 భోగాపురపు సీతారామస్వామిగారు హెడ్‌మాస్టరు, కొట్టక
(5) 46 రేగిడి సత్యనారాయణగారు మేనేజరు, కోటిపాం
(6) 180 దుంప నారాయణమూర్తిగారు విద్యార్థి, అడపాపేట
(7) 609 ఆర్. దివాకరరాజుగారు టీచరు మేనేజరు, రేగాటిపల్లి
(8) 695 కలిదిండి సత్యనారాయణరాజుగారు టీచరు, మొయిద
(9) 495 మైలపల్లి నారాయణస్వామిగారు ఫిష్‌మర్చంటు, పెదమేడపల్లి

పదపూరణము :

1. పి. నారాయణనాయుడు విద్యార్థి, పెదమేడపల్లి
2. జేగూరి జోగేశ్వరరావు విద్యార్థి, శంకరగుప్తం రాజోలుతాలూకా
8. జొన్నలగడ్డ పుల్లయ్య 5 త విద్యార్థి. హనుమంతునిపాడు
4. కౌశిన ఆదినారాయణరావు విద్యార్థి, గరులియా
5. దుంప నారాయణమూర్తి విద్యార్థి, అడపాపేట
6. దోళల నారాయణమూర్తి విద్యార్థి, అంటిపేట
7. తప్పిట గోపాలస్వామి 6 త విద్యార్థి, కింతలవానిపేట
8. గెంబలి సంగాము 5 త విద్యార్థి, పణుకువలస
9. పారేపల్లి వెంకటేశ్వర్లు 5 త విద్యార్థి, కోనాయిపాలెం



స్వాతంత్ర్య దినోత్సవము

మైనంపాడు స్థానిక బేసిక్ ట్రయినింగుస్కూలు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వెంకయ్యగారి అధ్వర్యమున స్వాతంత్ర్య దినోత్సవము జరిపిరి.

ఉదయము ప్రభాతభేరి అనంతరము శ్రీ బి. వి. సత్యంగారిచే పతాక ఆరోహణము జరుపబడెను. తదనంతరము అఖండసూత్ర యజ్ఞము జరుపబడెను. సాయంత్రము 5-30 నుండి జరిగిన సమావేశమునకు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించిరి. శ్రీ పి. పుల్లారావుగారు, శ్రీ ముండ్లమూరి వెంకటేశ్వర్లు గారు ఉపన్యసించిరి. రాత్రి 8-30 నుండి వినోద కార్యక్రమము జరుపబడెను. శ్రీ కె. వీరరాఘవులుగారు, పుల్లారావుగారు, కె. వెంకటేశ్వర్లుగారు కార్యక్రమమును జరిపిరి.

16—8—52,
మైనంపాడు.

ఇట్లు
పి. సుబ్బారావు,
సారస్వతమంత్రి,

"బాపూజీ వయోజన విద్యాకేంద్రము" పర్నాస:—

ది. 15—8—52 రాత్రి $7\frac{1}{2}$ గంటలకు పర్నాసగ్రామములో స్థానిక హిందూఎలిమెంటరీ పాఠశాల భవనములో, స్థానికపంచాయతీబోర్డుసభ్యులు శ్రీ గోళ్ళ కోనయ్యగారి అధ్యక్షతను సదరు "బాపూజీ వయోజనవిద్యాకేంద్రము"నకు ప్రారంభోత్సవము జరుపడమైనది. సదరు గ్రామములోని పగటి రాత్రి పాఠశాలల టీచరు - మేనేజరుగారగు శ్రీ తలపంటి సోమయ్యగారు వయోజనవిద్యయొక్క అవశ్యకతను గూర్చియు, ప్రభుత్వమువారీయుద్యమమునకు చేయూతనిచ్చు విధమునుగూర్చియు. విపులముగావర్ణించిరి, హాజరయిన తదితరపెద్దల ఆశీస్సుల అనంతరము యావన్మందికి ఫలహారము లొసంగబడెను.

15—8—52,
పర్నాస.

ఇట్లు
టి. సోమయ్య.
టీచరు, మేనేజరు,

విద్యాశాఖా మంత్రిగారియొద్దకు రాయబారము

ది 31-8-52 న శ్రీమద్రాసు విద్యాశాఖామంత్రిగారు పడమటిలంకకు విచ్చేసిన సందర్భమున ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీస్కూలు టీచర్ల కాన్ఫెరెన్సుల తరుపున శ్రీకొత్తపల్లి సీతారామయ్య. శ్రీదేశరాజు సుబ్బారావుగార్లు శ్రీమంత్రిగారిని దర్శించి ఒకమెమోరాండమును సమర్పించిరి. అందు (1) రికగ్నైజు అయిన ఎలిమెంటరీ స్కూళ్ళలో 5 వ తరగతి ప్యాసైన విద్యార్థులను ఎట్టి ప్రవేశపరీక్ష లేకుండా హైస్కూళ్ళలో 1 వ ఫారములో చేర్చుకోవలెననియు; (2) గ్రాంటుస్కూళ్ళ టీచర్లపై జరిమానాలు విధించుపద్ధతిని వెంటనే రద్దుచేయించవలెననియు, (3) మేనేజర్లకిచ్చు మెయింటెనెన్సు గ్రాంటును పరీక్షాధికారుల దయాదాక్షిణ్యములకు వదలక బడిఇండ్ల అద్దెలకు తదితరములకు అవసరమగు పూర్తిఖర్చులను మానేజరులకు మంజూరుచేయవలెననియు, (4) ఎయిడెడ్ టీచర్లకు అదనపు వేతనము 3/- రు.లు ప్రభుత్వమే ఇవ్వవలెననియు, (5) ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూళ్ళలో టీచర్లజీతములు గవర్నమెంటు స్కూళ్ళలోని టీచర్ల జీతములతో సమానమగునట్లు అయిన పెంచవలయుననియు కోరిరి. శ్రీమంత్రిగారు సావధానముగా విని తగు సహాయము వెంటనే చేయుదుమని వాగ్దానమిచ్చిరి.

రామా అండ్ కో., (H.O.) ఏలూరు

బ్రాంచెస్ :—గుంటూరు - రాజమండ్రి - తెనాలి - భీమవరం - విజయనగరం.



ప్రస్తుత ప్రాథమిక విద్యాప్రణాళిక ననుసరించి తయారుచేయబడిన పుస్తకముల, ఇతర పుస్తకముల జాబితా.

ఇంగ్లీషు పాఠ్యగ్రంథములు

LADDER OF ENGLISH

BY

The Rev. S. Paul B. A., B. T.,

and

Edited by Miss Olga Williamson M. A.

1951

Book I for VI Std. (1950)	Rs. 1 0 0
Book II for VII Std. (1950)	1 2 0

జాతీయవాచకములు

ఉభయ భాషాప్రవీణ

వారణాసి రామబ్రహ్మం, యం. ఏ. గారిచే

డాక్టరు వేపా వరాహనరసింహం,

యం. ఏ. పి. హెచ్. డి, గారి

సూచనల ననుసరించి

1 వ తరగతి	0 4 0	5 వ తరగతి	0 9 0
2 వ తరగతి	0 5 0	6 వ తరగతి	0 11 0
3 వ తరగతి	0 6 0	7 వ తరగతి	0 12 0
4 వ తరగతి	0 8 0	8 వ తరగతి	0 12 0

జయరామావాచకములు

కవిరాజహంస, కవికులాలంకార

వోలేటి పార్వతీశముగారు

ఉపాధ్యాయుల సత్యనారాయణగారు M.A.L.T.

Retired District Educational officer

మొదటి తరగతి	0 4 0
రెండవ తరగతి	0 5 0
మూడవ తరగతి	0 6 0
నాలుగవ తరగతి	0 8 0
ఐదవ తరగతి	0 9 0
ఆఱవ తరగతి	0 11 0
ఏడవ తరగతి	0 12 0

గణితబోధిని

[పిల్లలకు గణితము, డిక్టేషను నేర్పుటకు ఉచ్చారణలో తప్పులులేకుండచదివించుటకు, గ్రేడువారిగా ప్రచురించబడినవి. వాచక పుస్తకములకు చక్కని అనుబంధములు. [Supplements of Telugu Readers.]

1 వ భాగము	0 3 6	3 వ భాగము	0 4 6
2 వ భాగము	0 4 0	4 వ భాగము	0 5 0

భారతదేశీయ చరిత్రలు

డాక్టర్

జి. వి. సీతాపతిరావు, బి.ఏ., ఎల్. టి. గారిచే

3 వ తరగతి	0 5 6	6 వ తరగతి	0 11 0
4 వ తరగతి	0 6 6	7 వ తరగతి	0 15 0
5 వ తరగతి	0 8 0	8 వ తరగతి	0 14 0

భారతదేశము

(చరిత్ర)

సి. హెచ్. సత్యనారాయణరావు,

బి. ఏ. [లిట్] బి. యిడి.

బి. శేషాచార్యులు, బి. ఏ., ఎల్. టి. గార్లచే

4 వ తరగతి	0 6 0
5 వ తరగతి	0 8 0
6 వ తరగతి	0 12 0
7 వ తరగతి	0 14 0
8 వ తరగతి	0 12 0

హిందూదేశ చరిత్ర

సి. భీమసేనరావు, బి. ఏ., ఎల్. టి.

6 వ తరగతి	0 11 0
7 వ తరగతి	0 13 0
8 వ తరగతి	0 12 0

సివిక్సు పాఠములు

మునిమాణిక్యం నరసింహారావు, బి. ఏ., ఎల్. టి..

3 వ తరగతి	0 4 0
4 వ తరగతి	0 7 0

మునిమాణిక్యం నరసింహారావు, బి. ఏ., ఎల్. టి.,
పి. వెంకటరత్నం. బి.యస్.సి.డి యఫ్.,బి.యిడి.,
[రివైజ్డు బై]
కొండేపూడి సుబ్బారావు, బి. ఏ., బి. యిడి.,

5 వ తరగతి	0 9 0
6 వ తరగతి	0 10 0
7 వ తరగతి	0 12 0

మునిమాణిక్యం నరసింహారావు, బి. ఏ., యల్. టి.,
పి. వెంకటరత్నం, బి యస్ సి. డి.యఫ్., యిడి.

8 వ తరగతి	0 14 0

గణితదర్పణములు

కె. వెంకటేశ్వర్లు, B. A., B. Ed.,
Deputy Inspector of Schools.

1, 2 తరగతులకు	0 8 0
3 వ తరగతి	0 10 0
4 వ తరగతి	0 14 0
5 వ తరగతి	1 0 0

తెనుగు లెక్కలు [డి. సుబ్బారాయుడు గారిచే] 0 5 0

నోటిలెక్కలు [యం. సుబ్బారాయుడు గారిచే] 0 5 0

నేచర్ స్టడీ వాచకములు

నిడమర్తి సత్యనారాయణమూర్తి, బి. ఏ., బి. యిడి.,
టి. నరసింగరావు, బి. ఏ., ఎల్. టి., గార్లచే

మూడవ తరగతి	0 4 0
నాలుగవ తరగతి	0 6 0
ఐదవ తరగతి	0 7 0

ప్రాథమిక విజ్ఞానశాస్త్రములు

నిడమర్తి సత్యనారాయణమూర్తి, బి ఏ.బి.ఇడి. గారిచే

ఆరవ తరగతి	0 10 0
ఏడవ తరగతి	0 12 0
ఎనిమిదవ తరగతి	0 14 0

ప్రాథమిక విజ్ఞానశాస్త్రము

(నూతన సిలబస్ ప్రకారం వ్రాయబడినవి.)
జి. నరసింహారావు, బి. ఏ., గారిచే

1951

ఆరవ తరగతి	0 14 0
ఏడవ తరగతి	1 0 0
ఎనిమిదవ తరగతి	1 0 0

ప్రాథమిక భూగోళములు

[1941 సంవత్సరపు నూతన సిలబసు ననుసరించి]
కె. వేంకట్రావు. బి. ఏ., బి. యిడి , గారిచే

2 వ తరగతి	0 4 0	3 వ తరగతి	0 5 0
4 వ తరగతి	0 9 0	5 వ తరగతి	0 11 0

ఆదర్శ భూగోళశాస్త్రము

ఆర్. ఎస్. రాఘవులు, బి. ఏ., ఎల్. టి., గారిచే
[రివైజ్డు]

6 వ తరగతి	1 0 0
7 వ తరగతి	1 0 0
8 వ తరగతి	1 0 0

బాలగానమాల

సంగీతము-[స్వరములతో] కె. రామకృష్ణశాస్త్రి గారిచే

1 వ తరగతి	0 3 6	2 వ తరగతి	0 4 0
3 వ తరగతి	0 4 0	4 వ తరగతి	0 4 6
5 వ తరగతి	0 4 6	6 వ తరగతి	0 5 6
7 వ తరగతి	0 5 6	8 వ తరగతి	0 6 6
4 వ తరగతి [స్వరం లేకుండా]			0 3 6

నిఘంటువులు

అమరకోశము ప్రథమకాండ		
	మూలం	0 3 0
	సటీక	0 10 0
అమరం త్రికాండ సటీకా క్యాలికో		4 8 0
ఆంధ్రనామ సంగ్రహము సటీక		0 10 0
ఆంధ్ర నిఘంటుత్రయము		
డిటో	అట్టబైండు	2 0 0
డిటో	క్యాలికో	2 8 0
శబ్దమంజరి		0 8 0

ఉపవాచకములు

కృష్ణవేణి	0 9 0
బృహన్నల విజయము	0 15 0
ముక్తాంబ	0 12 0
అజ్ఞాతవాసము	0 7 0
పురాణ చంద్రిక 1 వ భాగము	0 8 0
డిటో 2 వ భాగము	0 10 0
దశావతారములు	0 10 0
షట్చక్రవర్తులు	0 9 0
చారిత్ర నాటక పంచకము	0 9 0
పోటీ పరీక్షావ్యాసములు	1 1 0
యదువంశము	0 9 0
రఘుకుల వీరులు	0 9 0
హరివంశము	0 13 0
అనసూయ	0 5 0
నోముల కథలు	0 5 0
జాతీయ కథావళి	0 5 0
నీతి కథామంజరి	0 3 0
పర్వదిన మహాత్మ్యము	0 5 0
భీష్మ మహిమ	0 6 0
కథారామాయణము	0 7 0
అభిమన్యుడు	0 7 0
మోహన (నవల)	0 7 0
రణతిక్కన చరిత్ర	0 7 0
పరశురాముని చరిత్ర	0 9 0
ఉత్తరరామాయణసారము	0 9 0
రాజసూయము	0 9 0
ప్రతాపరుద్రుడు	0 9 0
కురువంశము	0 9 0
ఆంధ్రరాజులు	0 4 6
ఆంధ్రులు	0 4 6
ఉపాఖ్యాన రత్నావళి	0 4 6
భోజ చరిత్ర	0 5 6
రుద్రమదేవి	0 7 6
భారత నారీమణులు	0 7 6
ప్రహ్లాద చరిత్ర	0 5 0
రామాయణసారము	0 9 0
భారతసారము	0 12 0
భాగవత కథాసారము	0 13 0
కర్ణుని చరిత్ర	0 9 0
భీష్మ చరిత్ర	0 9 0
నీతిచంద్రిక	0 8 0
శ్రీరామచంద్రమూర్తి	0 6 6
తిన్నడు - గుణనిధి	0 11 0

శతకములు

సుమతి శతకం మూలం	0 2 0
,, సటీక	0 4 0
దాశరథి శతకము మూలం	0 2 0
,, సటీక	0 6 0
వేమన శతకము మూలం	0 2 0
,, సటీక	0 5 0
నృసింహ శతకము మూలం	0 3 0
,, సటీక	0 10 0
సుదతీ సునీతి శతకము మూలం	0 2 0
,, సటీక	0 5 0
గజేంద్రమోక్షము మూలం	0 4 0
,, సటీక	0 10 0
కుచేలోపాఖ్యానము (పోతన)	0 6 0
కుచేలోపాఖ్యానము (గట్టుప్రభువు)	0 8 0
భోగినీ దండకము (పోతన)	0 3 0
ప్రహ్లాద చరిత్ర సప్తమస్కంధము మూలం	0 8 0
కృష్ణశతకము మూలం	0 2 0
,, సటీక	0 5 0
భాస్కర శతకము మూలం	0 2 0
,, సటీక	0 10 0
కుమారీ శతకము మూలం	0 2 0
,, సటీక	0 5 0
బాలరామాయణము మూలం	0 2 0
,, సటీక	0 4 0
కుమార శతకము మూలం	0 2 0
,, సటీక	0 5 0
భర్తృహరి సుభాషిత నీతిశతకము సటీక	0 6 0
రుక్మిణీ కళ్యాణము	0 4 0
,, సటీక	0 10 0
నలోపాఖ్యానము సటీక	0 10 0

ప్రాథమిక పాఠశాలల బోధన ఉపకరణములు

బొమ్మల సెట్టు (14″×11″ సైజులో)

(మంచి అట్టమీద వేయబడినవి)

ఇందు 18జంతువులు, 5జలభూచరములు, 10 పక్షులు, 10 పాదులు, తీగెలు, వృక్షములు, మొత్తము 48 గలవు.

సెట్టు 1కి రు. 5-0-0 డజను రు. 1-8-0.

విడిగా ప్రతి 1కి రు 0-2-6.

తెలుగు అక్షరముల కౌగితము	0 2 0
,, అక్షరబోధిని	0 2 0
ఇంగ్లీషు అక్షరముల కౌగితము	0 2 0
సిలబసుచార్టు నెలవారి, తరగతివారి సబ్జక్టువారి 1-5తరగతులకు సెట్టు1కి	0 8 0
ఇంగ్లీషువర్డ్సుబిల్డింగు పెట్టె	0 8 0

[ఈక్రింది ఉపకరణములైన గ్రంథములు గవర్నమెంటువారిచే ఆంగ్లమున ప్రచురింపబడుటచే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కనువగునటులను, అందుబాటులో యుండులాగునను తెలుగున అనువదించి ప్రచురించితిమి. పాఠశాలా నిర్వహణమునకు ముఖ్యావసరములు.]

ప్రాథమిక విద్యానిబంధనలు	0 3 6
1939 సం॥రపు ప్రాథమిక విద్యాప్రణాళిక-1941 సం॥రపు జాగ్రఫీ సిలబసుసహా-ఆంధ్రానువాదము	0 10 0
మద్రాసు ఎలిమెంటరీ ఎడ్యుకేషనల్ మాన్యుయల్	1 12 0

[యం. శంకరయ్య- B. A L. T. గారిచే]

[ఆంధ్రానువాదము]

ప్రస్తుత ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులు కొందరు 1940 సం॥రపు నూతనసిద్ధాంతముల ప్రకారము ట్రయినింగు అయినవారు కానందున 1940 సం॥రపు నూతన ట్రనియింగు ప్రణాళిక ననుసరించి ప్రచురింపబడిన యీక్రింది పుస్తకములు ప్రతి ప్రాథమిక పాఠశాలలోను బోధించుటకు ముఖ్యావసరములై యున్నవి.

1. బోధనాపద్ధతులు :—

i. తెలుగు బోధనాపద్ధతులు	1 2 0
ii. గణితాబోధనావిధానము	1 4 0
iii. సృష్టిపరిశీలన - తోటపని	0 10 0
iv. దేశీయచరిత్ర సివిక్సు	0 10 0
v. భూగోళశాస్త్రబోధనా విధానము	0 9 0
2. శిశుస్వభావము-విద్య	1 0 0
3. గ్రామసాంఘిక సమస్యలు	1 12 0
4. పాఠశాలానిర్వాహకత్వము	1 8 0

ప్రాథమిక పాఠశాలల క్రొత్తనమోనాఫారములు, రిజష్టర్లు

[క్రొత్తగా మారిన రూల్సు ప్రకారము తయారుచేయబడినవి.]

ఫారములధరలు 100కి

నెలసరి లెక్కలు [మంత్లీరిటరను]	2 0 0
డిఫాల్టర్లలిష్టు	1 0 0
రికార్డుషీటు	1 12 0
సాలుసరి పరీక్ష స్టేటుమెంటు	3 8 0
ట్రయినింగుస్కూలు అడ్మిషన్ ఫారములు	3 0 0
డిట్టో బేసిక్ ట్రయినింగుఫారములు	8 0 0
అటెండెన్సు 12 పే॥ 0 6 0 24 పే॥	0 12 0
అక్విటెన్సురోలు12. పే॥ 0 6 0 24 పే॥	0 12 0
టీచరు అటెండెన్సు 12 పేజీలు	0 6 0
టీచరు అటెండెన్సు 24	0 12 0
అడ్మిషన్ రిజిష్టరు 12 పే॥ 0 6 0 24 పే॥	0 12 0
అడ్మిషన్ దరఖాస్తులు	1 0 0
ట్రాన్స్ఫరు లిష్టు	1 12 0
విజిటర్ల పుస్తకము 40 పేజీలు	0 6 0
పిల్ల జనాభారిజిష్టరు 150 యిండ్లకు	1 6 0
డిటో 300 యిండ్లకు	2 12 0
జరిమానాల రిజిష్టరు	0 6 0

ప్రాథమిక పాఠశాలల వివిధపుస్తకములు

గణితబోధిని	0 2 0
ఆంగ్లో తెలుగుప్రైమరు	0 4 0
వినాయకచవితిపుస్తకము	0 1 0
ఎక్కములబుక్కు	0 1 0
దసరాపద్యములు	0 2 0
కోలాటకీర్తనములు	0 2 6

గ్రంథాలయములకు

శ్రీమదాంధ్రమహాభాగవతము

[పద్య కావ్యము - పోతన ప్రణీతము]
చక్కని క్యాలికో బైండు

సంపూర్ణప్రతి - ఒకే సంపుటము 12 0 0
సంపూర్ణప్రతి - రెండు సంపుటములుగా 14 0 0
డిటో విడివిడిగా ఒక్కొక్కప్రతి 7 8 0
సంపూర్ణప్రతి-మూడు సంపుటములుగా 16 0 0
డిటో విడివిడిగా ఒక్కొక్కప్రతి 6 0 0

శ్రీమదాంధ్రమహాభారతము

[పద్యకావ్యము - కవిత్రయ ప్రణీతము]
చక్కని క్యాలికో బైండు

1 ఆది, సభాపర్వములుగల సంపుటము 4 0 0
2 అరణ్యపర్వము 4 0 0
3 విరాటోద్యోగపర్వములు 4 0 0
4 భీష్మ, ద్రోణపర్వములు 4 0 0
5 కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ పర్వములు 4 0 0
7 శాంతిపర్వము 4 0 0
8 ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస,
మౌసల, మహాప్రస్థానిక,
స్వర్గారోహణ పర్వములు 4 0 0
శ్రీమదాంధ్ర మహాభారతము
7 సంపుటముల సెట్టు 28 0 0
డిటో 3 సంపుటములలో 26 0 0
1 ఆదిపంచకము - ఒకే సంపుటము 10 0 0
2 యుద్ధషట్కము - డిటో 8 0 0
3 శాంతిసప్తకము - డిటో 8 0 0

శ్రీమదాంధ్ర మహాభారతము

[వచనము] 8 0 0

మహావాది వెంకటరత్న ప్రణీతము B. A.
[ఆదిపర్వము, సభాపర్వము
రెండు సంపుటములు క్యాలికో]

భారతం శాంతిపర్వము

[పద్యం, మున్నంగిశర్మ పరిష్కృతము, సులభముగ
అర్థమగుటకు పద విరామము తెలుపు గుర్తులతో]
3 0 0

శ్రీమద్భగవద్గీత (రామానుజ భాష్యము)

ప్రతిపద టీకాభాష్య విశేషార్థ సహితము
క్యాలికో బైండు 10 0 0
డిటో ఆంధ్ర తాత్పర్యసహితము
క్యాలికో బైండు 2 0 0
డిటో రేపరు బైండు 1 8 0
డిటో మూలం 0 8 0
డిటో ఆంధ్రవచనము చిన్నసైజు 0 8 0
భాస్కర రామాయణము క్యాలికోబైండు
(పద్యకావ్యము) 8 0 0
భర్తృహరి సుభాషితము 4 0 0
భర్తృహరి సుభాషితము
(నీతిశతకము మాత్రము టీక) 0 6 0
శ్రీకృష్ణ కర్ణామృతము 3 0 0
శ్రీరామకర్ణామృతము 2 8 0
హరిశ్చంద్రోపాఖ్యానము ద్విపద
(గౌరన) 1 0 0
నలచరిత్ర డిటో 0 10 0
మొక్షగుండ రామాయణము 3 8 0
[హరికథ] యక్షగానము క్యాలికో
మొల్ల రామాయణము 1 0 0

అష్టాదశ పురాణసారము (వచనం)

4 భాగములు విడిప్రతి ఒక్కొక్కటి 1 4 0
4 భాగములు క్యాలికో ఒకేసంపుటములో 5 8 0
భగవన్నుతి - (3 భాగములు) 0-10-0
విజ్ఞానలహరి 0 6 0
ప్రార్థనదీపిక 0 2 0
కుశలవ నాటకము 0-12-0

స్తోత్రములు, సహస్రనామములు

శ్రీసహస్రనామ స్తబకము [క్యాలికో] 1 0 0
,, [రేపరు] 0 12 0
ముకుందమాల [సటీక తాత్పర్యము] 0 8 0
ఆదిత్యహృదయము ,, 0 6 0
కవిత్రసర్వస్వము ,, 0 4 0
నీతిశాస్త్రము ,, 0 4 0
భజగోవిందశ్లోకములు ,, 0 3 0
శ్రీ లక్ష్మీనృసింహస్తోత్రము 0 8 0

మహిమ్నస్తోత్రము	0	4	0
ఆంజనేయ సహస్రనామము	0	5	0
లలితా సహస్రనామము (అట్టబైండు)	0	10	0
(క్యాలికో)	0	12	0
శివసహస్రనామము	0	5	0
గణపతి సహస్రనామము	0	5	0
రామసహస్రనామము	0	5	0
గోపాలసహస్రనామము	0	5	0
లక్ష్మీసహస్రనామము	0	5	0
విష్ణుసహస్రనామము	0	8	0
పితృతర్పణము	0	2	0
బ్రహ్మయజ్ఞము	0	2	0
సంధ్యావందనము	0	6	0
మంత్రపుష్పము	0	2	0
యూనానీ వైద్యామృతసాగర్ (వైద్యగ్రంథము)	4	0	0
గీతా హృదయము [డా॥ శంకర శ్రీరామారావుగారిచే]	0	12	0
సంగీతాలు	0	12	0

ఆంధ్ర దశరూపకము

(A Book on Telugu Dramaturgy)

రచయిత :

బ్ర॥ శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు

(Retired Lecturer, Andhra University)

వెల రు, 0-15-0

జనమంచి శేషాద్రిశర్మగారి గ్రంథములు

పద్యకావ్యములు

ఆంధ్ర శ్రీమద్రామాయణము, నిర్వచనము 7 సంపుటములు	18	0	0
8 సంపుటములు	15	0	0
బ్రహ్మాండ పురాణము	6	0	0
తెలుగు బ్రహ్మపురాణము	5	0	0
పాండవకృష్ణ భాగవతము	4	0	0
కౌమారికా ఖండము [స్కాందము]	4	0	0
ధర్మసార రామాయణము	4	0	0
సర్వమంగళాపరిణయము	2	0	0
ఆంధ్రలలితోపాఖ్యానము	2	0	0
హనుమద్విజయము	0	10	0
కవివిలాసము 1 వ భాగము	1	0	0

వచనములు

శ్రీ కృష్ణావతారతత్త్వము 12 సంపుటములు	21	0	0
ఒక్కొక్కటి	1	12	0
శ్రీ రామావతారతత్త్వము 11 సంపుటములు	19	4	0
ఒక్కొక్కటి	1	12	0
ఉత్తమమార్గము	1	0	0
భగవద్గీత, విపులమగుటీక	1	8	0
మనుచరిత్ర హృదయావిష్కరణము	0	12	0
సత్ప్రవర్తనము	0	12	0
నీతిరత్నావళి	0	10	0

వివిధ గ్రంథములు

వ్యవహారబోధిని 1 భా॥	0	5	0
వ్యవహారబోధిని 2 భా॥	0	8	0
తెనాలి రామలింగనికథలు	0	4	0
రామేశ్వరమజలీకథలు	0	14	0
చంద్రశేఖరశతకము	0	3	0
భాషియదండకము	0	8	0
ఆంజనేయదండకము	0	1	0
ధర్మనూత్మ్యం [పద్యకావ్యం]	0	4	0
హస్తసాముద్రికము	0	5	0
అధ్యాత్మరామాయణకీర్తనలు [రేపరు]	1	0	0
ఉద్యాఖంతిస్వప్నము	0	3	0

ఇతరులవి

రుక్మిణీకళ్యాణము [అచ్చదెనుగు గబ్బము]			
3 ఆశ్వాసముల మహాప్రబంధము	0	12	0
కొండవీడు నాటకం	0	3	0
విలాసిని [పద్యకావ్యము]	0	6	0
చంద్రకళావిలాసము	1	0	0
మిటారులనీటు [వచనము]	0	6	0
పాతాళద్వీపము	0	4	0
యువయువతీ విద్యాసాహచర్యము	0	4	0

వలయువారు :—

రామా అండ్ కో., H.O. ఏలూరు.

బ్రాంచెస్ :—గుంటూరు, రాజమండ్రి, భీమవరం, తెనాలి, విజయనగరం.

ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

మాచే ప్రచురింపబడు ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య మాసపత్రిక అనేకమంది విద్యాధికుల, విద్యాధికారుల, మ్యునిసిపాలిటీల జిల్లాబోర్డుల, తెలుగుజిల్లాలలోని అన్ని ప్రాథమికోపాధ్యాయుల, అనేక జనసామాన్యములయొక్క మన్ననలవడసి యున్నది. ఆంధ్రజిల్లాలలోని పెద్దపెద్ద పట్టణములకే గాక, ప్రతి పల్లెకు పంపబడుచున్నది. దీనికి చాలమంది చందాదారులుండుటవలన విస్తీర్ణమైన ప్రకటితము గలిగి యున్నది. ఇందు అడ్వర్టైజుమెంటు చేసినచో అనేకమందికి పట్టణములలోనేగాక, మూలమూల గ్రామాదులలో కూడ విరివిగా ప్రకటితమగుచుండును. గాన వ్యవహారములు, వ్యాపారములు, వస్తువులు, పుస్తకములు వగైరాలనుగురించిన అడ్వర్టైజుమెంటు వేయువారికి ఇది మంచి సాధనముగా ఉండును. ఈ క్రిందిఉదహరించిన రేట్లప్రకారం అడ్వర్టైజుమెంటు చేయబడును. వలయువారు పేజీకి ఒకవైపున విపులముగ సిరాతో వ్రాసి మాయీ దిగువ అడ్రసుకు అడ్వర్టైజుమెంటు రేట్లప్రకారము సొమ్ముసహా పంపగోరుచున్నాము.

అడ్వర్టైజుమెంటు రేట్లు

	పూర్తిపేజీ	అర్థపేజీ	పావుపేజీ		పూర్తిపేజీ	అర్థపేజీ	పావుపేజీ
1 నెలకు	10 0 0	6 0 0	4 0 0	6 నెలలకు	45 0 0	25 0 0	18 0 0
3 ,,	25 0 0	16 0 0	10 0 0	1 సం॥రకు	80 0 0	48 0 0	30 0 0

రామా అండ్ కో., ఏలూరు.

బ్రాంచెస్:—గుంటూరు - రాజమంద్రి - తెనాలి - భీమవరం - విజయనగరం

1953 సం॥రం మార్చి **E.S.L.C.** గవర్నమెంటుపరీక్షకు ఉపయుక్తమగు

లెఖల నోట్సు (గుడ్‌లక్ ఎగ్జామినర్)

ప్రశ్నలు - జవాబులు

ద్వితీయ ముద్రణము

గవర్నమెంటు పరీక్ష ప్రశ్నపత్రములు 1942 నుంచి 1951 వరకు

జవాబులు, నూతన ప్రశ్నపత్రములు

E. S. L. C. గవర్నమెంటు పరీక్ష విద్యార్థులకు పరీక్షయందు చాల ఉపయోగకరముగ నుండునట్లు నూతన విద్యాప్రణాళిక ననుసరించి తేలికగా బోధపడునట్లు అనుభవముగల సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడు యస్. కె. వి. శేషావతారం గారిచే రచింపబడినది

వెల రు, 1-4-0

E. S. L. C. హిస్టరీ, జాగ్రఫీ, సివిక్సుల పరీక్షాగైడు

గ్రంథకర్త: శ్రీ సిద్ధాబత్తుల సుబ్రహ్మణ్యము

ఈ గైడు 8 త. E. S. L. C. పరీక్షకు ఉపయుక్తముగ వ్రాయబడినది. ఇందు హిస్టరీ, జాగ్రఫీ, సివిక్సు సబ్జెక్టులమీద ప్రశ్నలు, అందుకు జవాబులు గలవు. E. S. L. C. గవర్నమెంటు పరీక్షాపత్రములు (1942-1951 వరకు) జవాబులు సహా యిందు చేర్చబడినవి.

వెల రు 1-4-0

రామా అండ్ కో., H.O. ఏలూరు

బ్రాంచెస్ :—గుంటూరు, రాజమండ్రి, భీమవరం, తెనాలి, విజయనగరం,

శ్రీమదాంధ్ర మహాభారతము

(పద్యకావ్యము - కవిత్రయ ప్రణీతము)

పండిత పరిశోధితము		(క్యాలికో బైండు)
విడి సంపుటము 1 కి	...	4—0—0
పూర్తి ప్రతి 7 సంపుటములలో	...	28—0—0
,, 3 సంపుటములలో	...	26—0—0

శ్రీమదాంధ్ర మహాభాగవతము

(పద్యకావ్యము - పోతనామాత్య ప్రణీతము)

పండిత పరిశోధితము		(క్యాలికో బైండు)
సంపూర్ణ ప్రతి—ఒకే సంపుటము	...	12—0—0
,, —రెండు సంపుటములు	...	14—0—0
,, —మూడు సంపుటములు	...	16—0—0

భర్తృహరి సుభాషితము (క్యాలికో బైండు)	4—0—0
శ్రీకృష్ణ కర్ణామృతము (క్యాలికో బైండు)	3—0—0
శ్రీరామ కర్ణామృతము (క్యాలికో బైండు)	2—8—0

శ్రీమద్భగవద్గీత (పండిత పరిశోధితము)

ఆంధ్ర తాత్పర్యసహితము క్యాలికోబైండు	...	2—0—0
,, రేపరు బైండు	...	1—8—0
మూలం రేపరు	...	0—6—0
ఆంధ్ర వచనము చిన్నసైజు	...	0—8—0

భాస్కర రామాయణము - పద్యకావ్యం (అచ్చులో నున్నది)

ప్రకాశకులు:

రామా అండ్ కో., (H. O) ఏలూరు.

బ్రాంచీలు: గుంటూరు – రాజమండ్రి – భీమవరము – తెనాలి – విజయనగరము

ఈ సెప్టెంబరు నెలలో గుంటూరునందు జరుగనున్న ఆంధ్రరాష్ట్ర ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూలు టీచర్ల, టీచరు మేనేజర్ల కాన్ఫెరెన్సునకు ప్రారంభ ఉత్సవము జరుపుటకు శ్రీ మంత్రిగారు దయతో నంగీకరించిరి.

గుంటూరు,
ది 1—9—1952.

ఇట్లు,
కొత్తపల్లి సీతారామయ్య, కన్వీనర్

విజయనగరం బాలికా పాఠశాలల క్రీడోత్సవము

ది 26-7-52 న విజయనగరము బాలికా పాఠశాలల క్రీడోత్సవము విశాఖపట్టణముజిల్లా విద్యాశాఖాధికారులగు శ్రీ యస్. సుబ్రహ్మణ్యము, యం.ఎ., ఎల్.టి., గారి అధ్యక్షతను సెన్టు జోసప్సు ప్రాథమికోన్నత పాఠశాలా క్రీడారంగమున ఉదయం 8-30 గం॥లకు ప్రార్థనతో ప్రారంభమాయెను. జాతీయపతాక వందనానంతరం అధ్యక్షులవారు ఆటల ప్రాముఖ్యమును గూర్చియు, దేవుని క్రీడాప్రియత్వమునుగురించియు క్రీడారంగమున సమావేశమైన బాల బాలికల యుత్సాహమును ప్రశంసించిరి. కోలాటము, గొబ్బి, అభినయ గీతములు, వివిధ నృత్య ప్రదర్శనములు, స్కిప్పింగులోని పలురకములు, బాలికలందరు చూపరుల కాశ్చర్యము కల్గునట్లు ఒకేసారి ప్రదర్శించిరి. తదుపరి కార్యదర్శిగారి నివేదిక చదువబడెను. అందు అనతికాలము క్రిందనే శృంగవరపుకోట రేంజికి బదిలీ కాబడిన డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగారగు శ్రీ రాజన్ రాజుగారు యీ సంఘమును స్థాపించి వారుచేసిన కృషియు, నూతనముగా విజయనగరం రేంజికి డిప్యూటీఇన్‌స్పెక్టరుగా వచ్చిన శ్రీ మంత్రిరావు శ్రీహరిరావుగారు ఆ సంఘమును ఫలవంతమగుటకు చేసిన కృషిని విపులీకరింపబడెను. శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారు, శ్రీ శ్రీహరిరావుగారు బాలికల క్రీడాప్రదర్శనా కౌశలము నుగ్గడించుచు ఉపన్యసించిరి. యోగ్యతాపత్రములు, బహుమానకరణములు, మిఠాయిలు అధ్యక్షులవారిచే యివ్వబడెను. ఈ కార్యక్రమమునకు తోడ్పడినవారికి కృతజ్ఞతాభివందనముల నర్పించినతరువాత 'జనగణ' అను జాతీయ గీతమును పాడుటతో క్రీడోత్సవము ముగిసెను. —సిద్ధాబత్తుల సుబ్రహ్మణ్యము. సంఘ కార్యదర్శి.

ది 23-8-1952 సం॥రం తారీఖున శనివారం మధ్యాహ్నము గం 1-౦ లకు శ్రీ వానపల్లి హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలయందు కొత్తపేట రేంజి వానపల్లి కేంద్రప్రాథమికోపాధ్యాయ సంఘ సంఘవార్షికోత్సవము శ్రీ కొత్తపేట రేంజి సీనియర్ డిప్యూటీయినస్పెక్టరు ఆఫ్ స్కూల్సు శ్రీ G. సత్యం B.A.B.E.D గారి అధిపత్యమున జరిగెను. సంఘనివేదికా నంతరము ఆయినస్పెక్టరు వారి చేతను, పలువురు ఉపాధ్యాయుల చేతను ప్రాథమికవిద్య, ఉపాధ్యాయ కేంద్రములను గూర్చి ఉపన్యసింపబడెను. పిమ్మట వానపల్లి ఎయిడెడ్ హయ్యర్ ఎలిమెంటరీస్కూలు బాలురచే విచిత్రవేషధారణలు. (జబ్బుకుదిరింది) అను నాటికయును, బోర్డుపాఠశాల బాలికలచే (సుగుణ) ఏకాంకిక నాటికయును ప్రదర్శింపబడెను. బాలబాలికలకు అధ్యక్షులచే బహుమతులివ్వబడెను. మరియు ఈదిగువ తీర్మానము ఉపాధ్యాయులచే ప్రవేశపెట్టబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

1. వివిధ మేనేజిమెంట్ల క్రింద పనిచేయుచున్న ఒకే అర్హతలుగల 'ఉపాధ్యాయులకు యిచ్చు వేతనములలోని వ్యత్యాసమునందు గల భేదమును ప్రభుత్వము గమనించి అందరికిని ఒకే (Equal pay) మంజూరు చేయించవలసినదిగా ప్రభుత్వమును కోరడమైనది.

2. ఎయిడెడ్ మేనేజిమెంటుల క్రింద పనిచేయు ఉపాధ్యాయులకు విద్యానిధులులేని మేనేజిమెంట్లను నెలకు రు 3 లు చొ॥న చెల్లించుమనుటలో అసంభవత్వమును గుర్తించి ప్రభుత్వమువారు ఆ మూడు రూపాయలును స్కేలు గ్రాంటులోచేర్చి యిచ్చులాగున మంజూరుచేయుటకు ప్రార్థించుచున్నారు.

3. ప్రాథమికోపాధ్యాయుల బిడ్డలకు హైస్కూలు ఫారములలో చదువుకాలమునకుగూడా పూర్తి సహాయము మంజూరుచేయవలసినదిగా కోరడమైనది.

4. N. G. O. లకు కల్పించిన ఉచిత వైద్యాసౌకర్యములు ఉపాధ్యాయకుటుంబములకు కూడా కల్పించ ప్రార్థన.

3—9—1952,
వానపల్లి.

ఇట్లు,
కె. సత్యనారాయణ, సెక్రటరీ
వానపల్లి, ప్రాథమికోపాధ్యాయ కేంద్రము.

ANDHRA RASTRA PRARAMBHA VIDYA

Regd. M.N. 3766 **Vol. 41. - No. 6**



1952 సెప్టెంబరు 15 నుండి 1952 అక్టోబరు 14 వరకు

మేషం—ప్రవాసం, కార్యహాని, కాసరోగం, ఋణచ్ఛేదము, చలనం.
వృషభం—కార్యలాభం, సంతానగౌరవము, అర్థసిద్ధి, బంధుసమాగమం.
మిథునం—శాంతము, ధనలాభం. దేవతోపాసన, జనమైత్రి, స్త్రీలాభం.
కర్కాటకం—జయం, శత్రుబాధ, మనోవైకల్యం, రాజకలాపము.
సింహం—సంతానానందము, దేహార్తి, సత్యసంతాపం, కాలాతిక్రమభోజనం, బంధుమిత్ర సుహృదాదరణ పీడావిరోధములు.
కన్య—దేహపీడ, లాభవ్యయములు, గృహేశుభప్రాప్తి, చంచలత్వము.
తుల—లాభము, లౌకికవ్యవహారపీడ, విద్యాగోష్ఠి, వినయాచారము,
వృశ్చికం—వ్రణబాధ; బంధువైరం. సమానజనసమాగమము.
ధనుస్సు—ధనలాభం, కార్యవృద్ధి, కపటము.
మకరం—పుత్రవినోదము, మనోవేదన, బంధుమైత్రి, తల్లాభము, మేహవాత ప్రకోపం.
కుంభం—రామమంత్రజపం. అపమృత్యుభయం, విద్యాగోష్ఠి.
మీనం—లాభవ్యయములు, శరీరపీడ, జనవైరం, గోసేవ; గౌరవం.

మీ మీ జాతక కుండలిని అనుసరించి మీగోచారఫలాలు పరిణామము చెందుచుండును.

(ఈ సంవత్సరములో కార్తీకపౌర్ణమి - అశ్వినీ నక్షత్రముతో కలియుటవల్ల అక్కడక్కడ దేశములో ధూమకేతుసందర్శనము - గొప్పవారి (ప్రభుజన) పీడలు - మరణపరిస్థితులు - నదీప్రవాహములు - నదులుపొంగుట - వ్యవసాయమునష్టములు - జననాశం - మొత్తముమీద నవంబరు మొదలు 1953మార్చి వరకు ప్రభువులకు, ప్రజలకు విరోధాలేకాక యుద్ధప్రయత్నములుకూడ జరిగి ఎక్కువ అశాంతి యేర్పడు సూచనలు గనబడుచున్నవి.)

Edited by Sri M. Venkata Ratnam Garu, B. A., & Printed and Published by Sri E. Venkaiah Garu at his Pattabhirama Press, Eluru.